

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 26 అక్టోబరు 2025 పేజీలు 8

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి కృషి



- అన్ని జిల్లాల్లో కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు
- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

**సూర్య, మహబూబ్‌నగర్ బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి చిత్త శుద్ధితో కృషి చేస్తున్నదని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా హాన్వాడ మండలం ఇబ్రహీం బాద్ హేమ సముద్రం చెరువులో చేప పిల్లలు వదలిన మంత్రి వాకిటి శ్రీహరి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డితో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ పై ఆధారపడ్డ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, ఉపాధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 33 జిల్లాలో కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటుకు డి.పి.ఆర్.ల తయారు చేయుటకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి హేమ సముద్రంలో ఒక లక్ష 80 వేల చేపలు పిల్లలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో గోదావరి, కృష్ణ నదుల మధ్యన ఉన్న అన్ని చెరువులలో ఎన్నడూ లేనివిధంగా 94 కోట్ల రూపాయల విలువైన 84 కోట్ల చేప పిల్లలను సుమారు 26 వేల చెరువుల్లో, 29 కోట్ల రూపాయల విలువైన 10 కోట్ల రోయ్యలను 300 నీటి వనరుల్లో విడుస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మత్స్య శాఖకు బడ్జెట్ పెంచాలని కోరడం జరిగిందని,మార్చి నెలలో కేటాయించే బడ్జెట్ మళ్లీ వచ్చే మార్చిలో కేటాయింపులు జరుగుతాయని,కాని మంత్రిగా కోరిన వెంటనే 123కోట్ల కేటాయింపు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో మత్స్య రంగంపై ఆధారపడ్డ 5 లక్షల మత్స్యకారులు, మత్స్య సహకార సంఘాల సభ్యులకు ఆర్థికంగా అభివృద్ధి, ఉపాధి కల్పించేలా ఉచిత చేప పిల్లలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతుల నుండి వడ్లను కొని బియ్యం తయారుచేసి చౌక ధర దుకాణాల ద్వారా పేదలకు కుటుంబంలో ఒక్కొక్కరికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేసిన విధం గానే చేపలను ఎండ బెట్టి పౌడర్ తయారీ చేసి పాఠశాలల పిల్లలకు ఆరోగ్యంగా ఉండేలా సరఫరాకు ఆలోచన చేసి అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. గతంలో చిన్న సైజు చేపలు పంపిణీ చేసే వారని అన్నారు. పారదర్శకంగా చెరువు వద్ద చేపల సంఖ్య,ఖర్చు, మత్స్య సహకార సంఘం, ఎస్.ఐ పేర్లు,ఫోన్ నంబర్లతో బోర్డ్‌లు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు, రొయ్యంపిల్లలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకార సహకార సంఘాల్లో మత్స్యకారులకు సభ్యత్వం కల్పిస్తామని అన్నారు. మత్స్య కారులకు చేపల విక్రయానికి 60 మొబైల్ వాహనాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మన ఆత్మబంధువు క్యాబినెట్ లో ఉన్నారని, మన సమస్యలు ఏవి ఉన్న ముఖ్యమంత్రి గారిని ఒప్పించి సాధించే వ్యక్తి మన మంత్రి శ్రీహరి అని ఆయన అన్నారు. సర్పంచ్ నుంచి

మిగతా 2లో





# ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

## - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను ఎలాంటి పొరపాట్లులేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు-ఎన్నికల అధికారులు, ఈఆర్‌ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్‌రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఏ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీబిలో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీడిలో 2002-2007 మధ్యలోజన్మించిన

మిగతా 2లో

# నేడు కురుమూర్తి స్వామి అలంకార ఉత్సవం



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** తెలంగాణ పల్లె ప్రజలఆరాధ్య దైవంగా భక్తులు కొలిచే శ్రీ వెంకటేశ్వరుని ప్రతిరూపముగా పిలువబడుతున్న శ్రీకురుమూర్తి స్వామిదేవస్థానం బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి ఉత్సవాలలో భాగంగా ఆదివారం కురుమూర్తి స్వామికి ముక్కెర రాజ వంశీయులు చేయించిన విలువైన బంగారు ఆభరణాలతో శ్రీ కురుమూర్తి స్వామి వారికి అలంకార ఉత్సవము ఘనంగా జరగనుంది వనపర్తి జిల్లా ఆత్మకూర్ ఎస్ బి ఐ బ్యాంకులో భద్రపరిచిన స్వామి వారి ఆభరణాలకు ఆలయ అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించి మదనాపురం మండలం దుప్పల్లి గ్రామం మీదుగా చిన్నచింతకుంట మండలంలోని అమ్మాపూర్ గ్రామానికి చెందిన ముక్కెర రాజవంశీ యులు శ్రీ రాంభూపాల్ స్వగృహంలో బంగారు ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భారీ ఎత్తున ఊరేగింపుగా తీసుకువచ్చి శ్రీ కురుమూర్తి స్వామి వారికి గారు ఆభరణాలను అలంకరిస్తారు రత్నాలు పొదిగిన కిరీటాలు వజ్రపురాలు పచ్చళ్ళు పొదిగిన మోలగజ్జులు హస్తాలు శంకు చక్రాలు భుజ కిరీటాలు మకర కుండనాలతో శ్రీ కురుమూర్తి స్వామి వారికి బంగారు ఆభరణా లను అలంకరించడంతో నిలువెల్లా స్వర్ణభూతుడై దర్శనమిస్తారు ఉదయము ఆత్మకూరులో ప్రారంభమై ఆభరణాల ఊరేగింపు సాయంత్రం కురుమూర్తి గిరులకు చేరుతాయి అక్కడ బంగారు ఆభరణాలను ఒక్కొక్కటిగా లేక్కించి ఆలయ ప్రధాన అర్చకులకు ఆలయ అధికారులు ప్రజా ప్రతినిధులు అప్పగించడం జరుగుతుంది.

## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

అంచెలంచెలుగా ఎదిగి నేడు రాష్ట్ర మంత్రిగా ఉన్న వాకిటి శ్రీహరి కొన్ని కోట్లమంది భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను రాష్ట్ర ముఖ్యమంత్రి అప్పజెప్పారని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ పాయింట్ లేనందువల్ల మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారని, చేపలు నిల్వ చేయడానికి కోల్డ్ స్టోరేజ్ పాయింట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. మీకోసం ఎంతో చేస్తున్న ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,రాష్ట్ర మత్స్య సహకార పెడరేషన్ అధ్యక్షుడు మెట్టు సాయికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, ఆర్.డి.ఓ.నవీన్, శాఖ ఏ.డి.రాధా రోహిణి, తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఏ జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్‌లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఏకు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎఈఆర్ఆఓల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బిఎల్ఓలు బిఎల్ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, బిఎల్ఓలు, ఎల్ఓ సూపర్ వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మొదట కేటగిరి ఏ ఓటరు జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించిన తర్వాత కేటగిరి సి,డిలను కేటగిరి ఏకు లింక్ చేయడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అలివేలు, తహసిల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం అధికారి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా వేరుశనగ విత్తనాలను సరఫరా చేయాలి

**కోడేరు, సూర్య న్యూస్:** కొల్లాపూర్ మండలంలో రైతులకు వేరుశనగ విత్తనాలను ఉచితంగా సరఫరా చేస్తున్న విధంగానే కోడేరు మండలంలో కూడా వేరుశనగ విత్తనాలను రైతులకు ఉచితంగా సరఫరా చేయాలని సిపిఎం పార్టీ కోడేరు మండలకార్యదర్శి పిరవి మంత్రి జూపల్లి కృష్ణారావుని కోరారు. కోడేరు మండలంలో నీటి వనరు సమృద్ధిగా ఉన్నందున రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేయాలని అన్నారు. మారుమూల మండలానికి మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ తీసుకొని కోడేరు మండల రైతులకు ఉచిత వేరుశనగ విత్తనాలను సరఫరా చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పి రవి ప్రభుత్వాన్ని, మంత్రి జూపల్లి కృష్ణారావు ని కోరారు.

## తెలంగాణ జాగృతి జనంబాట



**మహబూబ్‌నగర్ సూర్య న్యూస్:** శనివారం పట్టణంలోని ఆర్ఎన్బి దగ్గర తెలంగాణ జాగృతి జనంబాట పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు మారయ్య మరియు సురేందర్ జి చేతుల మీదుగా మహబూబ్నగర్ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈనెల అక్టోబర్ 28 అక్టోబర్ 29 రెండు రోజులు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జనం బాట కార్యక్రమంలో పాల్గొంటారని వారు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో శీలం వీరేందర్ ,శశిధర్ ,ఎన్ ప్రభాకర్ ,మహబూబ్ అలీ ఖాన్ ,అధ్యక్షులు రహీం ,శ్యాం ప్రసాద్, శ్రీవల్లి ,పరమేశ్వర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేట హొటళ్లపై పురపాలక శాఖ అధికారుల ఆకస్మిక దాడి

### - కల్తీ చేస్తే కఠిన చర్యలు తప్పవు





**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** పట్టణం లోని జిషాన్ మరియు హిమాలయ రెస్టారెంట్లలపై ఆకస్మిక దాడులు చేసి పురపాలక అధికారులు ఆహార పదార్థాలను పరిశీలించడం జరిగింది. ఇట్టి పరిశీలనలో భాగంగా స్థానిక జీషన్ రెస్టారెంట్లలో చికెన్, మటన్ మరియు చేపల మాంసం లను పరిశీలించగా చేపల మాంసంలకు ఎలాంటి పరిమితి గడవు లేకుండా ఫ్రిజ్లో ఉంచారు. అలాగే తాజా చికెన్ మరియు మటన్ మాంసంలను ఫ్రిజ్లో నిలువ చేశారు. అదేవిధంగా స్థానిక హిమాలయ రెస్టారెంట్లో పరిశీలన చేయగా ఉడకబెట్టి కాల్చిన చికెన్ ఫ్రిడ్జ్ లో ఉన్నట్లు పరిశీలించడం జరిగింది. ఇట్టి పరిశీలనలో భాగంగా చికెన్ మాంసంను కాల్చి ఫ్రిడ్జలో నిలువ చేసి అదే మాంసంను ప్రజలకు సరఫరా చేస్తున్నట్టు తేలింది. ఇందులో భాగంగా పై రెస్టారెంట్ లోని చేపల మాంసం మరియు కాల్చిన చికెన్ మాంసం శాంపిలను సీజ్ చేసి హైదరాబాద్ ల్యాబ్ కి పంపించడం జరిగింది. ల్యాబ్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత దానికి తగినట్లుగా రెస్టారెంట్ పై చర్యలు తీసుకోబడునని తెలియజేయడం జరిగింది. అలాగే ప్రజలందరూ ఇట్టి విషయాన్ని గమనించగలరని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య గారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ గారు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య గారు మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న దొంగల అరెస్టు




**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని మద్దెల బండ గ్రామంలో చోరీకు పాల్పడిన దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డి.ఎస్.పి మొగ్గిలయ్య తెలిపారు. శనివారం డీఎస్పీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 9న మల్దకల్ మండల పరిధిలోని మద్దెల బండ గ్రామంలో కురువ తిమ్మప్ప %ం/శీ% కురువ సవరన్న ఇంటి తాళం వేసి బ్యాంకు పని కోసం వెళ్ళాడు. ఇంటిలో బీరువా ఇంటి తాళాలు తీసి ఉండడాన్ని చూసిన ఆయన బంగారు, డబ్బులు చోరీకి గురయ్యాయని గమనించి వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఎస్సై నందికర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. 1. కురువ చిన్న వెంకటన్న%ూ/శీ% కురువ ఆంజనేయులు (25) చింతలకుంట గ్రామం కేటిదొడ్డి మండలం 2. కురువ గిరీష్ %ూ%/0 కురువ అయ్యన్న, మల్కాపూర్ గ్రామం, రాయచూరు జిల్లా కర్ణాటక రాష్ట్రం, 3. మేరీ ప్రాణేష్ %ూ%/0 మెర్రి చిన్న భీమన్న, చింతలకుంట గ్రామం కేటిదొడ్డి మండలం, దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారించగా ఓ ఇంటిలో దొంగతనం చేశామని ముగ్గురు నిందితులు బంగారం చోరీకి పాల్పడినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. దొంగలను అరెస్టు చేసిన పోలీసులు వారి నుండి ఐదున్నర తులాల బంగారం, లక్ష ఇరవై వేల నగదు, రెండు బైకులు, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు గద్వాల్ డీఎస్పీ మొగ్గిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరి శ్రీను, మల్దకల్ ఎస్సై నందికర్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# గజ వాహనం పై గోవిందుడు





**చిన్నచింతకుంట సూర్య న్యూస్** మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ కురుమూర్తి స్వామి వారు గజ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శన మి చ్చారు కొండపై ఉన్న స్వామివారి ప్రధాన ఆలయం రంగురంగుల రంగురంగుల పూలతో అలంకరించిన పల్లకి సేవలో శ్రీదేవి భూదేవి సమేతుడైన స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఉంచి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గోవింద నామస్మరణతో క్షేత్ర పాలకుడు ఆంజనేయ స్వామి దేవాలయం వరకు పల్లకి సేవ ను ఊరేగించారు భక్తులు స్వామివారిని కన్ను లారా వీక్షించి పునీతులయ్యారు. దేవస్థానం చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి మాజీ చైర్మన్ ఎస్ ప్రతాప్ రెడ్డి పాలక మండలి సభ్యులు భాస్కరాచారి ఆలయ జూనియర్ అసిస్టెంట్ శ్రవణ్ భక్తులు శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి త్రివేంధర్ రెడ్డి రాజేష్ బాబు ప్రధాన అర్చకులు వెంకటయ్య అర్చకులు పాల్గొన్నారు

## టీఎస్‌యుటిఎఫ్‌ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ మండల కన్వీనర్‌గా బి. పరమేశ్వర్ ఏకగ్రీవ ఎన్నిక

### - ఉపాధ్యాయ సంఘాల ఐక్యతతో విద్యారంగ అభివృద్ధి సాధ్యం. ఎన్ చంద్రశేఖర్



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండలంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, కుటుంబసంక్షేమ నిధిమండల కన్వీనర్‌గా ఎంపిపిఎస్ వడ్డెగిరి సాతాపూర్ పాఠశాల ఉపాధ్యాయుడు బి. పరమేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో సభ్యుల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. టీఎస్‌యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ కుటుంబ సంక్షేమ నిధి ఉపాధ్యాయుల భద్రత, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోం దని, సభ్యుల సౌభ్రాతృత్వంతో సంఘం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమమే విద్యారంగ అభివృద్ధికి పునాదిగా ఉంటుందని అన్నారు. కార్యక్ర మంలో టీఎస్ యుటిఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లాఅధ్యక్షుడు ఆర్.కృష్ణ, ఎఫ్,డబ్ల్యూ, ఎఫ్ స్టేట్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ఎ. చిన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు రమాదేవి, జిల్లా కార్యదర్శులు పీ.మహేష్ బాబు, ఎన్. చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు మొహం. గౌస్ పాషా, ప్రధాన కార్యదర్శి డి. మల్లయ్య, ఉపాధ్యక్షులు కె. సువర్ణ, ఎన్. రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.కొత్త కన్వీనర్‌గా ఎన్నికైన బి. పరమేశ్వర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, కుటుంబ సంక్షేమ నిధి మరింత ప్రభావవంతంగా పనిచేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అచ్చంపేట మండలం బుడ్డ తండా గ్రామంలో బిజెపి బూత్ కమిటీ ఎన్నిక

### - అధ్యక్షుడిగా రామావత్ తులసిరామ్ ఎన్నిక



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మండలం బుడ్డ తాండ గ్రామంలో బిజెపి 149 వ బూత్ కమిటీ ఎన్నిక బిజెపి నాగర్ కర్నూలు జిల్లా కార్యదర్శి వరికుప్పల ఆంజనేయులు ఆధ్వ ర్యంలో నిర్వహించారు. 149వ బూత్ అధ్యక్షుడిగా రామావత్ తులసిరామ్ ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా బిజెపి నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి వరీ కుప్పల ఆంజనేయులు మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులు గ్రామస్థాయిలో బిజెపి బలోపేతానికి కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకుడు బాలకృష్ణ యాదవ్ బిజెపి మండల నాయకులు కేతావత్ బాబు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ యోజనతో ఎంతో మేలు!!



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ప్రధానమంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజిలి యోజనతో ప్రజలకు ఎంతో మేలు ఉంటుందని ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మండల వ్యాపారస్తులకు ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి సూర్య ఘర్:ముఫ్త్ బిజిలి యోజన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం గృహాలకు సోలార్ ప్యానెల్‌లను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీలు అందించే, కేంద్ర ప్రభుత్వ పథకమని. ఈ పథకం ద్వారా ప్రతి నెలా 300యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించడం ముఖ్య ఉద్దేశమని, మండల కేంద్రంలో దాదాపు 31మంది వినియోగదారులు, 300యూనిట్ల కంటే ఎక్కువగా విద్యుత్‌ను నియోగిస్తున్న వారు ఉన్నారని, అలాంటి వారికి ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుందని. ఈ పథకం ద్వారా సబ్సిడీ కూడా లభిస్తుందని, 1కిలోవాట్ ప్లాంట్‌కు,రూ. 30వేలు, 2కిలోవాట్ ప్లాంట్‌కు రూ. 60వేలు, 3 కిలోవాట్ ప్లాంట్‌కు రూ. 78వేలు సబ్సిడీ లభిస్తుందని, ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సంతోష్ కుమార్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ శరత్ చంద్ర, నవాబుపేట మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, శ్రీరాములు, శేఖర్‌చారి, అశోక్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డప్పుల పంపిణీ కార్యక్రమం



**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాల మేరకు, జీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోయిల్ సాగర్ గ్రామంలో డప్పుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామానికి చెందిన హరిజన్ ముక్కిడి బాలప్ప, ముక్కిడి లక్ష్మయ్య, బోడి కథలయ్య మరియు చిన్నప్ప గార్లు శుభ, అశుభ కార్యక్రమాల సందర్భాల్లో వాయించేందుకు డప్పులు అవసరమని జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ కోన రాజశేఖర్ గారిని కోరగా, ఆయన వెంటనే స్పందించి డప్పులు అందజేశారు. ఈ సందర్భంగా కోన రాజశేఖర్ మాట్లాడుతూ, గ్రామీణ కళాకారులు తమ వృత్తి కొనసాగించేందుకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. మండల నాయకులు తూట్ల వెంకట్ రాములు, చెన్నప్ప, ఎల్ల స్వామి ఎద్దుల కృష్ణయ్య, మరియు ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు, సామాజిక అంశాలపై కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై తరుణ్ కుమార్ రెడ్డి





**ఐజ సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు ఐపిఎస్ వారి ఆదేశాల మేరకు అయిజ ఎస్సై - 2 తరుణ్ కుమార్ రెడ్డి అయిజ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాలు, సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డయల్ -100, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలు, ఏ ఆపద వచ్చినా తక్షణమే డయల్ -100 కు కాల్ చేయాలని, కాల్ చేసిన వెంటనే సమీపంలో ఉన్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది కొద్ది నిమిషాల్లోనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయం అందిస్తారని తెలిపారు. ఇప్పటివరకు డయల్ -100 కు వచ్చిన కాల్స్, వాటి ద్వారా ప్రజలు పొందిన సహాయాన్ని గురించి వివరించారు. రోడ్డు భద్రత గురించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయవద్దని, లైసెన్స్, రిజిస్ట్రేషన్ లేని వాహనాలను నడపవద్దని చెప్పారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలను నడపకూడదని హెచ్చరించారు. ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు ప్రథమ చికిత్స అందించడం గురించి వివరించారు. సైబర్ నేరాల గురించి అప్రమత్తం చేస్తూ, ఎవరైనా మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. తక్కువ ధరలకు వస్తువులు వస్తాయని నమ్మి మోసపోవద్దని, బ్యాంకులు, విద్యుత్ శాఖల నుండి కాల్స్ వస్తున్నాయని చెప్పి ఓటీపీ అడిగితే చెప్పవద్దని స్పష్టం చేశారు. బ్యాంక్ సిబ్బంది ఎప్పుడూ ఓటీపీ వివరాలు అడగరని గుర్తు చేశారు. పోక్సో కేసుల గురించి వివరిస్తూ, మైనర్ బాలికలను వేధిస్తే కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అటువంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత డ్రగ్స్ బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోకూడదని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## వర్షాలకు మక్క పంట నాశనం రైతుల కళ్లలో నీరు

- ప్రభుత్వం నాణ్యమైన పాలిథిన్ కవర్లను పంపిణీ చేయాలి రైతుల డిమాండ్
- ప్రభుత్వ పెద్దలు స్పందించాలని రైతుల నుండి పెరుగుతున్న డిమాండ్
- తడిసిన మొక్కలను చూసి ఆవేదన చెందుతున్న రైతులు.
- ప్రభుత్వ స్పందన కోసం ఎదురుచూస్తున్న రైతులు.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** ఇటీవలి రోజుల్లో పెద్దకొత్తపల్లి మండల పరిధిలో కురుస్తున్న భారీ వర్షాలు రైతుల కష్టానికి నీరు పోస్తున్నాయి. యాసంగి పంట కోసం దుక్కులు సిద్ధం చేసుకుంటూ, కష్టపడి సాగు చేసిన మొక్కజొన్న పంటను కోసి ఎండలో ఆరబెట్టే క్రమంలో వర్షం అడ్డుపడింది. మొక్కజొన్నను కప్పేందుకు రైతులు వాడుతున్న పాలిథిన్ కవర్లు నాసిరకంగా ఉండటంతో వర్షపు నీరు లోపలికి చేరి, పంట తడిసి నల్లగా మారిపోతోంది. చేతికొచ్చిన పంటవర్షంలో నాశనం అవుతుండటాన్ని చూస్తూ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ప్రైవేట్ వ్యక్తుల వద్ద కొనాలంటే ఒక్కొక్క రైతు రూ. 12 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ ఖర్చు భరించే స్థోమత పేద రైతులకు లేదు. పంటను కాపాడుకోవడంలో మాకు మార్గం కనిపించడం లేదు అని వేదన చెందుతున్నారు. వర్షాలకు తడిసిన పంటను తిరిగి ఆరబెట్టడం సాధ్యంకాక పోవడంతో రైతుల ముడి ధాన్యం పాడవుతున్నది. పంట కోత తర్వాత మార్కెట్‌లో తక్కువ ధర దక్కే అవకాశం ఉందని భయపడుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు నాణ్యమైన పాలిథిన్ కవర్లను ఉచితంగా పంపిణీ చేయాలి. రైతులు తమ కష్టానికి తగిన ఫలితం పొందేలా చర్యలు తీసుకోవాలి అని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రైతుల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేకంగా గమనించి వెంటనే చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

## గో రక్షక్ ప్రశాంత్ దాడిపై నిరసనలు

### - ఎంఐఎం కార్యకర్తలపై దాడి చేస్తాం పెబ్బేరు హిందూ టైగర్స్



**పెబ్బేరు సూర్య న్యూస్ :** గో రక్షక ప్రశాంతపై జరిగిన దాడిని ఖండిస్తూ వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో హిందూ జాగృతం సభ్యులు'అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో హిందూ కార్యకర్తలు మాట్లాడుతూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించే వరకు గోమాతకు రక్షణ లేకుండా ఉంటుందని. వెంటనే "గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, గోరక్షకు ప్రశాంతపై దాడి చేసిన ఎంఐఎం పార్టీ కార్యకర్తను నిజాంబాద్ లో జరిగిన రియాజ్ ఎన్కౌంటర్ లాగే. ఎంఐఎం కార్యకర్తపై కూడా ఎన్ కౌంటర్ చేయాలని పెబ్బేరు హిందు కార్యకర్తలు తెలియజేశారు. అలా చేయకుండా ప్రభుత్వం ఎంఐఎం గుండాలకు సపోర్టుగా ఉంటే ఎంఐఎం గుండాలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు హిందూ జాగృతం సభ్యులు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## 20 వసంతాలు పూర్తి చేసుకున్న ఎన్టీఆర్ ట్రస్ట్



**రేవల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని నాగపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త విసన్ ఇండియా అధినేత డాక్టర్ నాగం తిరుపతి రెడ్డి సేవ భావంతో బీద పరిస్థితిలలో ఉన్న వారికీ తన వంతు సహాయం చేయాలనే మంచి ఉద్దేశంతో నాగం తిరుపతి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ను అక్టోబర్ 2005లో ఏర్పాటు చేసి ఇప్పటికి 20 వసంతాలు పూర్తి చేసుకున్నాయి. శనివారం నాగపూర్‌లో మృతుని కుటుంబనికి ట్రస్ట్ తరపున గ్రామ నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ భర్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన డాక్టర్ నాగం తిరుపతి రెడ్డి ఒక అనామకునిగా హైద్రాబాద్ కు వెళ్లి స్వయంకృషి తో అహర్నిశలు కష్టపడి అభివృద్ధి చెంది ఒక వ్యాపార సంస్థ ఏర్పాటుచేసి విజయవంతంగా నడుపుతున్నాడాన్నారు. కష్టం ఉన్నవారిని ఆదుకులానే ఉద్దేశంతో నాగం తిరుపతి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసారని, ట్రస్ట్ ద్వారాసుమారు 13880 మందికి ఆర్థిక సహాయం చేశారు. 130 గ్రామాలలో గుడులను నిర్మించారు. ఒక స్వంత బ్యానర్ ఏర్పాటు చేసి టాలీవుడ్ లో 7 సినిమాలు నిర్మాణం చేశారు, 2017 సంవత్సరం దేశంలోనే ప్రసిద్ధి చెందిన బాలపూర్ గణేష్ లడ్డు వేలం పాటలో దక్కిచ్చుకున్నారని. ఆయనకు 2018 డాక్టరెట్ పురస్కారం లభించిదాని. అలాంటి వాడు తమ గ్రామస్తుడు కావడం నాగపూర్ గ్రామానికి గర్వకారణం అని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డాక్టర్ నాగం తిరుపతి రెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఆర్థికంగా ఉన్నవారు కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడానికి ముందుకు రావాలని అన్నారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి



**దామరగిద్ద సూర్య న్యూస్ :** ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి అన్నారు.శనివారం దామరిగిద్ద మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించి, లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ షాదిముబారాక్ చెక్కులు అలాగే సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం మండలంలోని వత్తుగుండ్ల గ్రామంలోని పాఠశాలలో వంటగదిని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సి ఎం.రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.రైతులకు మేలు చేసేందుకు చివరి గింజ కొనాలనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే పేదింటి ఆడబిడ్డకు కల్యాణ లక్ష్మీ షాదిముబారాక్ పథకం అమలు చేస్తున్నామని,విద్యార్థుల సంక్షేమం కోసం పౌష్టిక ఆహారం అందించేందుకు బోజన పథకంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## నవంబర్ 6న అచ్చంపేట ఏరియా హాస్పిటల్ మల్టీ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు

### - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట సూర్య న్యూస్:** నవంబర్ 6న అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మల్టీస్పెషల్టి మెడికల్ క్యాంపు ఉదయం 10 :00ల నుండి సాయత్రం 6:00ల వరకు నిర్వహించనున్నట్లు టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శనివారం ఒక పట్టణంలో తెలిపారు. మహబూబ్ నగర్ ఎస్వీఎస్ మెడికల్ హాస్పిటల్ వారి సారథ్యంలో మరియు సిబిఎం వారి సహకారంతో మల్టీస్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు విచ్చేస్తున్నారని, ఇట్టి అవకాశాన్ని అచ్చంపేట నల్లమల పరిసరా ప్రాంత ప్రజలు యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ప్రముఖ సీనియర్ వైద్యులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పేదలకు వైద్యాన్ని రోగులను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని వైద్యులతో సమావేశం నిర్వహించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కృష్ణ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చేగుంట,తంగిడి గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను డైరెక్టర్ సోమశేఖర్ గౌడ్,సీఈఓ గోవర్ధన్ రెడ్డి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలన్నారు. ముఖ్యంగా వరిఏగ్రేడ్ రకం రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369 లను ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. అదేవిధంగా సన్నాలకు అదనంగా క్వింటాల్‌కు రూ.500బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులు వరిధాన్యాన్ని ఆరబెట్టుకుని నాణ్యత ప్రమాణాలు తప్పుక పాటించాలని సూచించారు. సర్కార్ ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, విజయప్ప గౌడ, శివప్ప, నాగప్ప, రాజప్ప గౌడ, వీరేంద్ర పాటిల్, ఏఈఓ సునీల్ కుమార్, జీపిఓలు, ఆయా గ్రామాల గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన కుటుంబాలను ఆదుకుంటాం

### - పాడి గేదలు మృతి, బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**గోపాలపేట సూర్య:** నష్టపోయిన కుటుంబా లను అన్ని విధాల ఆదుకుంటామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి బాధితులకు హామీ ఇచ్చారు మండలపరిధిలోని జయన్న తిరుమ లాపురం గ్రామంలో మల్లయ్య భాస్కర్ రెడ్డి పాడిగేదలు విద్యుత్ షాగురై 8పాడి గేదెలు మృతి చెందడంతో ఆ కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు పాడి గేదెలు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు కరెంట్ షాక్‌తో గేదెలు మృత్యువాత పడుతున్నాయని తెలిసి నిర్లక్ష్య వైఖరి వహించిన విద్యుత్ శాఖ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు 8 గేదెలు మృతి చెందడంతో వాటి పిల్లలకు తల్లిపాలు లేక ఇబ్బంది పడుతున్నాయని దయచేసి ఇందుకు సంబంధించి ప్రభుత్వ సహాయం సహకారాలు అందించాలని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ పరమైన సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తామని హామీ ఇచ్చారు తక్షణ సహాయం కింద మద్దుల కొల్ల మల్లయ్య కు 18 వేల రూపాయలు భాస్కర్ రెడ్డికి 6000 నగదు అందజేశారు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు గ్రామంలో నెలకొన్న సమస్యలను వివరించారు గ్రామంలో మురికి కాలువలు లేవని విద్యుత్ స్తంభాలలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని గ్రామస్తులు వాపోయారు ఎందుకు సంబంధించిన ఎమ్మెల్యే అక్కడి నుంచి అధికారులతో మాట్లాడి వెంటనే గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి గోపాల్పేట మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# అంబరానంటిన సదర్ సంబరాలు

### - యాదవ రాజులు దున్నలతో విన్యాసాలు






**దామరగిద్ద సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని యాదవ్‌నగర్‌లో దీపావళి తరువాత జరిగే సదర్ ఉత్సవాలు ఘనంగా గ్రామ ప్రజలు వివిధ గ్రా మాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చిన యాదవ కుల బంధు వులు మరియు యాదవ కమిటీ అధ్యక్షులు ద్యావరి పెద్ద కన్నప్ప ,పిడుగు నారా యణ అందరూ కలిసి ఘనంగా ప్రారంభిం చారు. మొదట డీజే పాటలతో యువకులు, పెద్ద లు, చిన్నలు, మహిళలు డాన్సులు, చేస్తూ దున్న లతో విన్యాసాలు చేస్తూ పురవీధుల గుండా శ్రీ కృష్ణ భగవానుని ఊరేగిస్తూ, స్థానిక గ్రామ పంచాయతీ సదర్ ఉత్సవ వేదిక దగ్గరకు చేరుకున్నారు.సదర్ ఉత్సవాన్ని ఉద్దేశించి భాజపా జిల్లా అధ్యక్షులు కె.సత్యయాదవ్ మాట్లాడుతూ శ్రీ కృష్ణ భగవానుడు జన్మించిన గొప్ప వంశం యదువంశం అని అలాంటి కులంలో పుట్టిన మనమందరం ధన్యులమని పేర్కొన్నారు.జిల్లా నుంచి వచ్చిన యాదవ కుల పెద్దలు మాట్లాడుతూ యాదవులు పాలు అమ్మే దగ్గరనుండి పాలించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు.యాదవులు ఆర్థికంగా బాగా ఉన్నప్పటికీ, రాజకీయంగా ఎదగాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవుడు ఎక్కడ అక్కడ మనదే విజయం అవ్వాలన్నారు.సదర్ ఉత్సవాల తిలకించడానికి వచ్చిన అతిథులందరికీ అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు పిడుగు శ్రీనివాస్ యాదవ్ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు గొల్ల బాలప్ప,మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్,చెన్నప్ప యాదవ్,చౌడప్ప యాదవ్,గీతాంజలి వెంకటయ్య యాదవ్ ,చింతల్ దిన్నె రాములు యాదవ్ ,కిష్టప్ప యాదవ్,మహేష్ యాదవ్,గ్రామ మాజీ సర్పంచ్ వన్నాడి ఆశమ్మ,గ్రామ వివిధ రాజకీయ పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు ,పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన వివిధ గ్రామాల యాదవ బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న మొల్గర ఉల్పర కాజువే రోడ్డు పరిశీలన

### - హై లెవెల్ బ్రిడ్జ్ పనులు ప్రారంభించాలి

### - బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు

**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండల పరిధిలోని మొల్గర%-%ఉల్పర వాగు వద్ద ఉన్న కాజువే రోడ్డును శనివారం భారతీయ జనతా పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు గారు పరిశీలించారు. రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్న కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బం దులను ఆయన ప్రత్యక్షంగా గమనించారు. ఈ సందర్భంగా వేముల నరేందర్ రావు మాట్లాడుతూ ు "గత ఏడాది హై లెవెల్ బ్రిడ్జ్‌కి ప్రభుత్వం మంజూరు ఇచ్చినా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు. ప్రజలు నిత్యం ప్రమాదానికి గురవుతుంటే అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఆయన ఆలస్యానికి గల కారణం అడగగా, "వర్క్ డిజైన్ డ్రాయింగ్ ఇంకా అందలేదు. అందిన వెంటనే పనులు ప్రారంభిస్తాం" అని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. దీనిపై ఆయన "టెండర్ పిలిచి ఇంతకాలం డ్రాయింగ్ ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యా నికి నిదర్శనం" అని తీవ్రంగా విమర్శించారు. మొల్గర నుండి కల్వకుర్తి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని బిజెపి డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్‌ను నెరవేర్చే వరకూ ఉద్యమాన్ని కొనసాగిస్తామని బిజెపి మండల అధ్యక్షులు గున్నా ఆనందరెడ్డి తెలిపారు. ఈ వారం భారీ పాదయాత్రను బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించను న్నట్లు ప్రకటించారు .ప్రభుత్వం వెంటనే రోడ్డు మరియు బ్రిడ్జ్ పనులు ప్రారంభించకపోతే తీవ్ర నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాగి రామకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు శివ, అలాగే ఉల్పర గ్రామస్థులు అంజి, లింగమయ్య, శేఖర్, బాలు, శ్రీకాంత్, శ్రీశైలం పాల్గొన్నారు.



## ప్రధాని మోదీ నిర్ణయాలతో అన్ని రంగాల్లో దేశం పురోగతి : మాజీ గవర్నర్ దత్తాత్రేయ



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** దేశ ప్రధాని నరేంద్ర మోదీ గత 12 ఏళ్ల పాలనలో తీసుకున్న నిర్ణయాలతో దేశం అన్ని రంగాల్లో పరిగణిస్తున్నదని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు.శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు పోష ల్ వినోద్ కుమార్ నూతన గృహాన్ని దర్శించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణా సంఘం సభ్యుడు నాగురావు నామాజీ, జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్‌తో కలిసి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో అన్నిరంగాల్లో ఎదురులేని పురోగతి సాధిస్తున్నదని అన్నారు.ప్రధానంగా రైతుల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు.రైతుల కోసం దేశంలో వెనుకబడిన వంద జిల్లాలను 6 ఏళ్ల పాటు అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక పథకం అమలు చేస్తున్నారని అన్నారు. అందులో నారాయణపేట జిల్లా ఉండడం ఈ ప్రాంత రైతుల ఆదర్శరామనువన్నారు. అలాగే జీఎస్టీ స్లాబులు తగ్గించి మధ్య,పేద ప్రజలకు ఎంతో ఊరట అందిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా దేశ రక్షణ విషయంలో రాజీలేని విధానాలు తీసుకుని అగ్రదేశాల సరసన నిలిపారని అన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మాగనూర్ సూర్యన్యూస్:** మండలపరిధిలోని ఉజ్జెల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినవరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం మక్తల్ మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్,మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈవారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ వరి ధాన్యం రకానికి రూ.2389 , కామన్ గ్రేడ్‌కు రూ. 2,369, అదేవిధంగా సన్న రకాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ కూడా ప్రభుత్వం వెంటనే చెల్లించడం జరుగుతుందన్నారు. కాబట్టి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారుల చేతిలో పెట్టి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి కొనుగోలు సెంటర్లనురైతులు సద్వినియోగం చేసుకోవాలన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాల్ రాజ్, మాజీ సర్పంచ్ రవీందర్, నేరడగం మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, ఉజ్జెల్లి మాజీ సర్పంచ్ రాజు, డీలర్ నర్సింహులు,మోనప్ప, నర్సింగప్ప, ఓబీసీలు సిసి చిన్న కురుమన్న, వివోఏలు లక్ష్మీ, పురుషోత్తం, గ్రామస్తులు, రైతులు, మహిళలు ,తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క కోటి 58 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి, షాది ముభరక్ చెక్కుల పంపిణీ



**మద్దూరు సూర్యన్యూస్:** మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం నందు శనివారం రోజు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుళ్ళ నర్సింలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ఒక మద్దూరు మండలంలో 1కోటి 58 లక్షల రూపాయలు విలువ గల158 చెక్కులు పేద ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు, ఉచిత బస్సు, మద్దూరు పట్టణ కేంద్రంలో డిగ్రీ కళాశాల నిర్మాణం, గురుకుల పాఠశాల నిర్మాణం, మండల పరిధిలోని ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు ఏర్పాటు అలాగే వివిధ పథకాలు అమలపరుస్తుందని గుర్తు చేశారు. కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు డబ్బులు వృధా చేయకుండా మంచి పనులకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ ముద్ది భీమప్ప, సంజీవ్ గౌడ్ ,కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, తహశీల్దార్ మహేష్ గౌడ్, గిర్దవరి అమరేందర్ శెట్టి, వివిధ గ్రామాల మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఉద్యోగాలు మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయాలని ఎమ్మెల్యేకి వినతి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకులలో మిగిలిన ఖాళీ ఉద్యోగాలను గురుకుల వ్రాత పరీక్షలో తదుపరిమెరిట్‌సాధించిన అభ్యర్థులతో భర్తీ చేయాలని గురుకుల అభ్యర్థులు హెచ్. నర్సింహా, చెన్నారెడ్డి, శివరాజు, రాకేష్, సుహాన్ రాజు, అలీం పాషా తదితరులు ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు 9210 ఉద్యోగాల భర్తీ కోసం 2023 లో వ్రాత పరీక్షలు నిర్వహించారు అని తెలిపారు. డీల్, జెల్, పీజీటీ మరియు టీజీటీ కి కామన్ పేపర్ ఉండడం వలన ఒక్కరికి మూడు, నాలుగు ఉద్యోగాలు వచ్చాయి అని అన్నారు. ఉద్యోగాలు అవరోహణ క్రమంలో భర్తీ చేయకపోవడం వలన ఒక్కరు రెండు, మూడు ఉద్యోగాల అపాయింట్మెంట్ ఆర్డర్లు అందుకున్నారు అని వివరించారు.ఆ ఉద్యోగాలలో ఉన్నత ఉద్యోగంలో జాయిన్ కావడం వలన 1800 పోస్టులు మిగిలాయి అని చెప్పారు. ఈ పోస్టులు గురుకుల వ్రాత పరీక్షలు వ్రాసి సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకొని తదుపరి మెరిట్ లో ఉన్న అభ్యర్థితో భర్తీ చేయాలని హైకోర్టులో మెరిట్ సాధించి ఉద్యోగాలు రాని అభ్యర్థులు పిటిషన్లు వేయడం జరిగింది అని తెలిపారు.ఈ పిటిషన్లను విచారించిన హైకోర్టు 22 సెప్టెంబర్ 2025లో తదుపరి మెరిట్ అభ్యర్థులతో ఖాళీగా మిగిలిన ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆదేశించింది అని అన్నారు. తీర్పు ఇచ్చి రెండు నెలలు పూర్తి అయిన గురుకుల అధికారుల్లో గాని లేదా తెలంగాణ ప్రభుత్వం కానీ ఎలాంటి స్పందన లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.కావున ఈ సమస్యను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొనిపోయి గురుకుల అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు.

## పాగుంట శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న బిజెపి జిల్లా నాయకులు డి కె. స్నిగ్ధ రెడ్డి





**కె.టీ.దొడ్డి సూర్య న్యూస్:** మండలం లోని వెంకటాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పాగుంట లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించిన డికె.స్నిగ్ధరెడ్డి అంతకు ముందు ఆలయ అర్చకులు పూర్ణకుంబంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్,జిల్లా కోశాధికారి మీర్జా పురం రామచంద్ర రెడ్డి, బిజెవైయం జిల్లా అధ్యక్షులు మీర్జా పురం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దాస్,మండల అధ్యక్షులు శ్రీపాద రెడ్డి, శ్రీనివాసులు బిజెపి నాయకులు పాండు, గాంజసాయి, ఢిల్లీవాలా కృష్ణ,ఎర్ర భీమ్ రెడ్డి, మైలగడ్డ రాములు,సూర్యకాంత్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,కృష్ణ కాంత్, ఉమిత్యాల కర్రెప్ప,నాగిరెడ్డి, ముంగిలి విరేష్,అంపిరెడ్డి, గంగనపల్లి జయన్న, వీరేష్, అత్రాస, ఈరన్న,వెంకటాపురం గోవిందు, కొండయ్య, తిరుమలి, వెంకటేష్, కేటి రెడ్డి దోడ్డి నాయకులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయండి

### - సిపిఎం కేవీపీఎస్ తహసీల్దార్ కు వినతి పత్రం



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఎం కెవిపిఎస్ ల ఆధ్వర్యంలోరాజోలి తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అలంపూర్ తాలూకాలోని అత్యధిక జనాభా కలిగిన మేజర్ గ్రామపంచాయతీ రాజోలి గ్రామమని ఈ రాజోలి మండల కేంద్రం నుంచి పొరుగు రాష్ట్రము ఆంధ్రప్రదేశ్ కు మరియు కర్ణాటక రాష్ట్రాలకు నిత్యము రాకపోకలు ఉన్నాయని అటువంటి రాజోలి మండల కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. పిల్లలు రైతులు విద్యార్థులు ఆధార్ కార్డు నమోదు కొరకు పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలుకు మరియు బెలగల్ మండలాలకు వెళ్లి పోతున్నారని రెండు మూడు రోజులు చార్జీలు పెట్టుకొని వందలు ఖర్చు చేసి వేలకు వేలకు అడుగుతున్నారని అన్నారు. రాజోలి మండల కేంద్రంలో 11 గ్రామాలకు కేంద్ర బిందువైనటువంటి రాజోలి గ్రామానికి ఆధార్నమోదు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆధార్ నమోదు కేంద్రం లేనందువల్ల రైతులు విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇట్టి విషయమై పై అధికారులు స్పందించి తక్షణమే ఆధార్ నమోదు కేంద్రము ఏర్పాటు చేయాలని లేనియెడల జిల్లా కలెక్టర్ ముందు రాజోలి మండల గ్రామాల ప్రజలు అందరూ కలిసి ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి విజయకుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల ఉపాధ్యక్షులు ఆనంద్ బాబు తుమ్మిల కెవిపిఎస్ గ్రామ అధ్యక్షుడు సుధాకర్ నరసింహులు రైతులు పాల్గొన్నారు అనంతరం తహసిల్దార్ రామ్మోహన్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## అవుట్ సోర్సింగ్ పోస్టులకు దరఖాస్తులు - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో సూర్య, :** మహబూబ్‌నగర్ నందు ఔట్ సోర్సింగ్ పద్ధతిపై సహాయ పౌర సంబంధాల అధికారి, పబ్లిసిటీ అసిస్టెంట్ పోస్టులలో మార్చి 31, 2026 వరకు పనిచేసేందుకు ఆసక్తి ఉన్న, అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. సహాయ పౌర సంబంధాల అధికారి(1), పబ్లిసిటీ అసిస్టెంట్(1) (ఫోటోగ్రాఫర్) అవుట్ సోర్సింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఏపీఆర్ఓ పోస్ట్ కు దరఖాస్తు చేసే వారికి జర్నలిజం/పబ్లిక్ రిలేషన్స్‌లో డిగ్రీ లేదా డిప్లొమాతో పాటు, ఏదైనా సబ్జెక్ట్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ కలిగి ఉండాలని, డిజిటల్ మీడియా, ఏ.ఐటూల్స్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటోగ్రాఫర్) గా దరఖాస్తు చేసే వారికి ఏదైనా సబ్జెక్టులో బ్యాచిలర్స్ డిగ్రీ కలిగి ఉండాలని, కాలేజీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నుండి ఫోటోగ్రఫీలో డిప్లొమా లేదా జర్నలిజం, పబ్లిక్ రిలేషన్స్ లో గుర్తించబడిన యూనివర్సిటీ / ఇన్స్టిట్యూషన్ నుండి డిప్లొమా కలిగి ఉన్నవారికి ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఏపీఆర్ఓ పోస్ట్ కు నెలకు 36,750 /- రూపాయలు, పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటోగ్రాఫర్) పోస్ట్ కు నెలకు 27,130/- రూపాయల రెమ్యూనరేషన్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. పై పోస్టులలో మార్చి 31, 2026 వరకు పనిచేసేందుకు ఆసక్తి ఉన్న, అర్హత కలిగిన అభ్యర్థులు నవంబర్ 1వ తేది సాయంత్రం 5 గంటలలోగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, రూమ్ నెం.106, సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయము (కలెక్టరేట్), మహబూబ్ నగర్ లో పూర్తి వివరాలతో అన్ని ధ్రువపత్రాలను జతచేస్తూ వారి దరఖాస్తులను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. చివరి తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులను స్వీకరించడం జరగదని ఆమె స్పష్టం చేశారు. జిల్లాస్థాయి ఎంపిక కమిటీ ఈ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేస్తుందని ఆమె ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
26 అక్టోబరు 2025

## ఎంపీ డీకే అరుణ కృషితో ప్రతి ఇంటిపై వెలగనున్న సోలార్ విద్యుత్ వెలుగులు కృతజ్ఞతలు తెలిపిన మరికల్ భాజపా నాయకులు



**మరికల్ సూర్య న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి పథకానికి మరికల్ మండలం కేంద్రాన్ని ఎంపిక చేసినందుకు మండల బిజెపి అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్ ధన్యవాదములు తెలిపారు. నారాయణపేట జిల్లాలోని మరికల్ మోడల్ గ్రామం గా ఎంపిక చేయడంలో మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ సభ్యులు డీకే అరుణకు కృషి వెలకట్టలేండని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి ఇంటిపై సోలార్ విద్యుత్ వెలుగుతో కాంతివంతంగా ఉంటావని చెప్పారు.ఈ పథకం ఎంపిక చేయడం పట్ల నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ కు మండల భాజపా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి నర్సంన్ గౌడ్.మండల అధ్యక్షులు యం వేణుగోపాల్. ప్రధాన కార్యదర్శులు పోలేమోని రమేష్.%ఖ% సురేందర్ గౌడ్, సీనియర్ నాయకులు, % ఐ% గుప్తా గారు, మోహన్ రెడ్డి, చిన్న కుర్మన్న, %% తిరుపతి రెడ్డి, నర్సిములు, రాజన్న, శివయ్య, పాపిరెడ్డి, శ్రీరామ్, ప్రతాప్ రెడ్డి, మహేష్ శెట్టి, వెంకటేష్, ఆంజనేయులు, అశోక్, ఓం ప్రకాష్, రాజేష్, గంగాధర్, దేవేందర్, చిత్తనూర్ రమేష్,స్వామి, తాజా మాజీ ఉప సర్పంచ్ సీమ శివకుమార్, మల్లేష్, నరేష్ కుమార్ రెడ్డి, మహేష్ నరసింహ చారి,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో అమర వీరుల సంస్మరణ వారోత్సవాల పురస్కరించుకొని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి తమ తమ పోలీస్ స్టేషన్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టిన అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెపిపినారు. విధి నిర్వహణలో దేశం కోసం, రాష్ట్రం కోసం అమరులైన పోలీసుల స్ఫూర్తిని, వారి ధైర్య సాహసాలను ఎప్పటికీ మర్చిపోకూడదని తెలిపారు. ఈ వ్యాసరచన పోటీల నిర్వహణ ముఖ్య ఉద్దేశం, ప్రస్తుత పోలీస్ సిబ్బందిలో అమరవీరుల త్యాగనిరతి, దేశభక్తిని మరింతగా పెంపొందించడమే అని పేర్కొన్నారు. వారి సేవలకు గుర్తింపుగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి పోలీస్ సిబ్బంది నిబద్ధతతో, అంకితభావంతో పనిచేయాలని, అమర వీరులు చూపిన బాటలో నడవాలని ఆయన తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం



**రేవల్లి సూర్య న్యూస్ :** నాగపూర్ గ్రామానికి చెందిన పాపసుల్తాన్ అనే వ్యక్తి హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతు మృతి చెందారు.ఈ విషయన్ని గ్రామ బి ఆర్ ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న గ్రామానికి చెందిన విసన్ ఇండియా అధినేత నాగం తిరుపతి రెడ్డి తన ట్రస్ట్ అయినా ఎన్టీఆర్ చారటబుల్ ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని పంపించారు. గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు శనివారం మృతుడు పాపసుల్తాన్ ఇంటికి వెళ్లి అయన కుటుంబ సభ్యులను పరామర్షించి అతని పెద్దకుమారుడు ఇమామ్ కు ఆర్థిక సహాయం ను అందించారు. ఈ కార్యక్రమం లో నాగం ప్రతాప్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు దొడ్డి కుర్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, పాపులు, వై చంద్రయ్య, జానయ్య, రాములు, మహమూద్, పరుశరామ్,వెంకటేష్, అంజి. గౌరిదేవిపల్లి తిరుపతి, మాధవ్, లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన ఒక వ్యక్తి ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇలా ఆపదలో ఉన్న వారికీ సహాయం చేయడం చాలా అభినందనీయం అని అన్నారు,మృతుని కుటుంబ సభ్యులు ఆర్థిక చేసినందుకు తిరుపతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# పిఆర్‌టియు ఉప్పునుంతల మండల శాఖ నూతన కార్యవర్గం ఎంపిక



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం పి ఆర్ టి యు ఉప్పునుంతల మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఇటీవల జరిగిన పదోన్నతుల నేపథ్యంలో మండల బాధ్యులు ప్రమోషన్‌పై వెళ్లడంతో ఖాళీ అయిన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పదవుల భర్తీ కోసం జరిగిన సమావేశంలో ఎం.డి. అమీర్ పాషా గారిని అధ్యక్షుడిగా, కె. రాజవర్ధన్ రెడ్డి గారిని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులకు జిల్లా అధ్యక్షులు దొడ్ల సత్యనారాయణ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్‌టియు బలమైన సంఘటనా బలం కలిగిన ఉపాధ్యాయుల సంస్థ. నూతన బాధ్యులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీ సబావత్ బిచ్యా నాయక్, ప్రధాన కార్యదర్శి శ్రీ తుమ్మల సురేందర్ రెడ్డి, జిల్లా పూర్వాధ్యక్షులు బల్మూర్ రామచంద్రరావు, సూర్య శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మల్లికార్జున్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి అజ్మతుల్లా, జిల్లా బాధ్యులు నీల శ్రీధర్, అశోక్ రెడ్డి, అలాగే సంఘ సీనియర్ సభ్యులు నరసింహారెడ్డి, శ్రీనివాస్, రామచంద్రరెడ్డి, సురేందర్, గోపి, జంగయ్య, బుచ్చయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

**- ఈనెల 30న జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ**




**అచ్చంపేట సూర్యన్యూస్:** పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజుమెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల ముప్పయిన జరిగే రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బందును విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ కోరారు. శనివారం నాడు అచ్చంపేట పట్టణంలో ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అని వారు అన్నారు. ఏదైతే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మేము అధికారంలోకి రాగానే విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధుల పైన విద్యా రంగానికి కేటాయిస్తామని చెప్పి విద్యార్థులు మోసం చేసింది అని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున విద్యార్థులతో కలిసి ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టారు. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుంటే భవిష్యత్తులో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అదేవిధంగా ఈనెల 30వ తేదీన జరిగే రాష్ట్రవ్యాప్తంగా బందును సంబంధించి డిగ్రీ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ప్రొఫెషనల్ కళాశాలలు, డిప్లమో కళాశాల లు, యూనివర్సిటీల బంద్‌ను జయప్రదం చేయాలని వారు సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ప్రవీణ్, శివ, తరుణ్, విజయ్, తదితరులు విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

# డిజిటల్ భద్రతపై అవగాహన సదస్సు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించేందుకు నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతి థిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ ఇలాంటి అవగా హన సదస్సులు ప్రజల్లో డిజిటల్ బాధ్యతా భావం పెంచి, సైబర్ భద్రతా సంస్కృతిని బలపరుస్తాయని తెలిపారు. సదస్సులో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, సైబర్ నిపు ణుడు మరియు అడ్వకేట్ రూపేష్ మిత్తల్, హైదరాబాద్‌కు చెందిన సూర్యప్రకాశ్ హాజరయ్యారు.ఈ సదస్సులో ఈమెయిల్ అకౌంట్లు, మొబైల్ ఫోన్లు, వ్యక్తిగత డేటా రక్షణకు సంబంధించిన పలు చిట్కాలు, సైబర్ హైజీన్ పాటించే విధా నాలు,మొబైల్ ఫోన్‌లో భద్రతా సెట్టింగులు ఎలా అమలు చేయాలో వివరించారు. కాగా సదస్సులో పాల్గొన్న వారికి నిపుణులు పాస్‌వర్డ్‌ల వినియోగం, టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ల ప్రాముఖ్యత గురించి వివరించారు. మొబైల్ భద్రత కోసం అనవసర అనుమతులు నిలిపివేయడం, ధృవీకరించని యాప్‌లను ఉపయోగించకపోవడం, ప్రైవసీ సెట్టింగులను సరిగా అమలు చేయడం వంటి సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూపేష్ మిత్తల్ సైబర్ భద్రత అవగాహనతో మొదలవుతుందని, ప్రతిఒక్కరూ తమడేటా ప్రైవసీని కాపాడుకునేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమం చివరలో ప్రశ్నోత్తర సమావేశం నిర్వహించగా ఇందులో పాల్గొన్నవారు ఈమెయిల్ రక్షణ, మొబైల్ భద్రత, ఆన్‌లైన్ మోసాలను నివారించే మార్గాలపై ప్రశ్నలు అడిగి నిపుణుల సలహాలు పొందారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, డీపీఓ సుధాకర్ రెడ్డి, డి.పి.ఆర్.ఓ.రషీద్, ఈ.డి.ఎస్.సి. కార్పొరేషన్ ఖలీల్,అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీవోలు, సిడిపివోలు, సూపర్ వైజర్లు, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజా బాట కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు మరియు సిబ్బంది.



**అచ్చంపేట సూర్యన్యూస్:** 2026 ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా విద్యుత్‌శాఖ వారంలో మూడు రోజులు ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు మరియు సిబ్బంది అందరూ లైన్స్, ట్రాన్స్ఫార్మర్స్, సబ్ స్టేషన్లు మరియు లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలను కత్తిరించడం కొరకు, మరమ్మతులు చేయడం కొరకు అందరూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది. ఇందుకుగాను విద్యుత్ వినియోగదారులు, రైతులు, ప్రజలు మరియు వ్యాపారస్తులు సహకరించాలని విద్యుత్ శాఖ అచ్చంపేట ఏడిఇ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వృధాగా పోతున్న మిషన్ భగీరథ తాగునీరు



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కన భారత్ పెట్రోల్ పంపు దగ్గర శుక్రవారం రోజు రాత్రి సమయంలో మిషన్ భగీరథ గేట్ వాల్ నుంచి నీరు వృధాగా వెళ్ళిపోతున్న పట్టించుకోని మిషన్ భగీరథ అధికారులు. ఎలాంటి సమాచారం తెలపకుండా పలుచోట్ల మరమతులు పనులు చేపట్టడంతో గ్రామాలలో తాగడానికి నీళ్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందని గ్రామీణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.తాగు నీరు ఇలా వృధాగా పోకుండా జాగ్రత్తగా పాటిస్తే నీటి సమస్య తీరుతుందని తెలిపారు.

## మరమ్మతులకు నోచుకోని మినీ నీటి ట్యాంకు



**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలకపల్లిమండల కేంద్రం జ్యోతిబా బాలికల గురుకుల పాఠశాలలో (తాడూరు మండలం) మినీ నీటి ట్యాంకు మరమ్మతుకు నోచుకోవడం లేదు, వందల మంది చదువుతున్న పాఠశాల విద్యార్థులకు నీటి ట్యాంకు ప్రమాదకరంగా మారింది, నీటి ట్యాంకు లీకేజీలతో పాకర బట్టిపోయి అపరిశుభ్రంగా మారింది, మరోవైపు నీరు వృధాగా పోతుంది, ఇప్పటికైనా అధికారులు స్పందించి మినీ నీటి ట్యాంకును మరమ్మత్తులు చేయించి పెయింటింగ్ వేయాలని, నీటి ట్యాంకులో బ్లీచింగ్ చల్లాలని, పరిశుభ్రమైన నీటిని అందించాలని విద్యార్థులు అధికారులను కోరుతున్నారు.

## పూర్తయిన "ఉపాధి" గ్రామసభలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఉపాధి హామీ పథకం 2026-27ఆర్థిక సంవత్సరానికి గాను కొత్త పనులను గుర్తించడంలో భాగంగా మొదటి గ్రామ సభలు శనివారంతో పూర్తయినట్లు ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 42 గ్రామ పంచాయతీలు గత మూడు రోజులు ఉపాధి హామీ పథకంలో ప్రజలకు అవసరమైన పనులను గుర్తించడం జరిగిందని.కాగా ఈ గ్రామ సభలపైన తదుపరి కార్యాచరణ చేపడతామని ఆయన అన్నారు.

## పెబ్బేరులో 73 మంది అయ్యప్ప స్వామి మాల ధారణ



**పెబ్బేరు సూర్య న్యూస్ :** శబరిమల అయ్యప్పస్వామి అనుగ్రహం కోసం ప్రతి ఏటా కార్తీక్ మాస పర్వదినం పురస్కరించుకొని శనివారం 73 మంది అయ్యప్ప స్వామి మాలాధారణ వేశారు దీక్ష స్వీకరించిన స్వాములు మొత్తం 213 మంది స్వాములు. అయ్యప్ప దీక్ష తీసుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు వసతులు సమకూర్చారు పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలధారణ స్వాములకు కార్తీక మాసం నుంచి మకర జ్యోతి జనవరి 14 వతేది వరకు నిత్య అన్నదానం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యుల సౌజన్యంతో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం అయ్యప్ప స్వాములకు వైనమోని మహేష్ స్వామి. సరిత. దంపతులు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారుని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు, శ్రీనివాసులుస్వామి. ఈశ్వర్ స్వామి. శ్రీనివాస్ గౌడ్ స్వామి. శ్రీరాముడు స్వామి. హనుమంత్ రెడ్డి స్వామి. వీర బొజ్జ స్వామి. మధు స్వామి. కె.పరశురాముడు స్వామి. వెంకటరాములు స్వామి. ఎల్లారెడ్డి స్వామి. తిరుపతి స్వామి తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## గో రక్షక్ ప్రశాంత్ సింగ్ పై కాల్పులు జరిపిన నిందితులను కఠినంగా శిక్షించాలి

### మరికల్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ డిమాండ్



**మరికల్ సూర్య న్యూస్:** గోవులను కాపాడటానికి వెళ్లిన ప్రశాంత్ సింగ్ అలియాస్ సోను సింగ్ పై గ్రహీమ్ గ్యాంగ్ జరపడం అమానుషమని నిందితులను కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ డిమాండ్ చేసింది శనివారం మరికల్ చౌరస్తాపై విశ్వ హిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు కాల్పులకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ పాలనలో శాంతిభద్రతలు చివించాయని ఆరోపించారు. రాష్ట్రంలో గనకల్చర్ తాండవిస్తుందని ప్రభుత్వం అరికట్టకపోతే పరిమాణాలు మరో విధముగా వివరంగా ఉంటాయని హెచ్చరించారు.ఒకవేళ బజరంగ్దళ్ కార్యకర్తలు కర్రలతో రోడ్డుమీదకు వస్తే ఎలా ఉంటుందని ఊహించుకోవాలన్నారు హెచ్చరించారు. ప్రశాంత్ సింగ్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా బజరంగ్దళ్ గోరక్ష సహ ప్రాముఖ్ కుమ్మరి రాజు. బజరంగ్దళ్ జిల్లా కార్యవర్గ సభ్యులు అనిల్ కుమార్ రెడ్డి.రాజేష్ యాదవ్. మాజీ ఉపసర్పంచ్ సీమ శివకుమార్.చెన్నయ్య.శ్రీనివాస్.కుసుర్ రవి కుమార్.మోహన్ రెడ్డి.మంగలి వేణు గోపాల్ .పోలమణి రమేష్.సూరిటి బన్నీ.భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కనకరాయ గుట్టకు సీసీ రోడ్డు మంజూరు కోసం ఎమ్మెల్యేను కలిసిన మాజీ విద్య కమిటీ చైర్మన్



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామానికి చెందిన మాజీ విద్యా కమిటీ చైర్మన్ గొల్ల కాశప్ప స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డిని కలిసి గ్రామ సమీపంలో వెలసిన కనకాద్రి ఆలయానికి రోడ్డు మార్గం లేదని ,భక్తులు, ప్రజల వాహనాలు గుట్టమీదికి వెళ్లడానికి దారి లేక చాలా ఇబ్బందిగా ఉందని, దాదాపుగా 300 మీటర్ల సీసీ రోడ్డు కు అనుమతి ఇవ్వాలని ఎం ఎల్ ఏ కు విన్నవించారు. తక్షణమే రోడ్డు మంజూరు చేయడానికి ప్రపోజల్ ప్రభుత్వానికి పంపిస్తామని హామీ ఇచ్చినట్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్ల కాశప్ప ఒక ప్రకటనలో తెలిపారు.

## అందరి ఆశీస్సులు అందుకున్న రతంగ్

### వైభవంగా షష్టిపూర్తి వేడుకలు

### హాజరైన జాతీయ,రాష్ట్ర ప్రతినిధులు,నాయకులు



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రతంగ్ పాండురెడ్డి రత్నమాల దంపతుల షష్టిపూర్తి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకలో ఆ దంపతులు మహామహుల ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,బిజెపి జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు,పాలమూరు ఎంపీ డి కే.అరుణ,మాజీ ఎంపీ. ఎ పి జితేందర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణా సంఘం సభ్యుడు నాగురావు నామాజీ,జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు టి.ఆచారి,కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణ రెడ్డి,నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి,ఆర్ ఎస్ ఎస్ ప్రాంత,జిల్లా ప్రతినిధులు పాల్గొని సన్మానించి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రతంగ్ దంపతులు బండారు దత్తాత్రేయ ను సన్మానించి పాద నమస్కారం చేసి ఆశీస్సులు తీసుకున్నారు.

## షష్టిపూర్తి వేడుకలో అట్రాక్షన్ గా నిలిచిన అత్తాకోడళ్ళు కాటేపల్లి రమణారెడ్డి క్రేజీ





**నారాయణపేట జిల్లా ప్రతి నిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి దంపతుల షష్టిపూర్తి వేడుకలలో రెండు విశేషాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకకు బిజెపి పాలమూరు ఎంపీ డి కే.అరుణ,నారాయణపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి హాజరయ్యారు.పార్టీలు వేరు అయినా ఇద్దరు అత్తా కోడళ్లు అయితే షష్టిపూర్తి వేడుక బిజెపి నాయకుడిది కావడం విశేషం.అందులో ఎంపీ అరుణ,ఎమ్మెల్యే పర్నిక రెడ్డి పక్కపక్కనే కూర్చుని పాల్గొని ఆప్యాయంగా మాట్లాడుకుంటూ కలిసి భోజనం చేయడం అందరినీ ఆకట్టుకుంది.అలాగే డబుల్ షూటర్ గా గత అసెంబ్లీ ఎన్నికల్లో హేమా హేమీలు మాజీ సి ఎం.కేసీఆర్,ప్రస్తుత సి ఎం రేవంత్ రెడ్డి నీ ఇద్దరిని ఓడించి ఎమ్మెల్యేగా గెలిచిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణ రెడ్డి పై వేడుకకు వచ్చిన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలే కాకుండా వివిధ పార్టీల నేతల, కార్యకర్తలు అభిమానులు విశేష అభిమానం చూపించారు. ఆయనతో ఫోటోలు దిగేందుకు, సెల్ఫీలు తీసుకునేందుకు పోటీ పడ్డారు. వెంకట రమణ రెడ్డి సైతం ఓపికగా అందరితో పోటోలు దిగడం విశేషం

## యోగా వల్ల సంపూర్ణ ఆరోగ్యం తో పాటు మానసిక ప్రశాంతత ఉంటుంది

### బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి



**ఐజ సూర్య న్యూస్ :** అయిజ అంబాభవాని దేవాలయం దెగ్గర యోగా గురువు శివానంద ఆధ్వర్యంలో మొదటి బ్యాచ్ యోగా పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమం కు ముఖ్యఅతిధిగా హాజరైన ఎస్.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఈ ఉరుకుల పరుగుల జీవితంలో తప్పకుండా ప్రతిఒక్కరూ బాల్యం నుంచే యోగ, ధ్యానం లేదా శారీరకంగా ఏదయినా క్రీడా కు కనీసం రోజుకు ఒక గంటఐనా కేటాయించిలని లేని పక్షం లో చిన్న వయసులోనే చాలా రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని వారు అన్నారు. అదేవిదంగా జిల్లా లో ఉన్న అన్ని గ్రామాలలో ఈ యోగ కార్యక్రమాలు విస్తరించాలని యోగా తోపాటు సనాతనదర్మం, దేశ దర్మం కోసం పాటుపడాలని వారు కోరారు ఈ కార్యక్రమం లో యోగా గురువు శివనంద్,భరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాద మృతులకు నివాళులు



**మల్దకల్ సూర్య న్యూస్:** కర్నూలు జిల్లా నేషనల్ హైవే చిన్న టేకూర్ దగ్గర తెల్లవారుజామున మూడు గంటల సమయంలో బస్సులో ప్రయాణిస్తూ అగ్నికి ఆహుతులై మరణించిన ప్రయాణికులకు ఆత్మకు శాంతి కలగాలని మల్దకల్ మండలం బిజ్వారం గ్రామ జర్నలిస్టులు పి. సత్యం,ఎస్.తిరుమలేష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సులో ప్రయాణిస్తూ అనుకోని విధంగా ఒక్కసారిగా అదే రోడ్డు మార్గాన వెళుతున్న బైక్ రైడర్ స్కిడ్ అయ్యి బస్సు కిందకు వెళ్లడంతో బైక్ కు బస్సు కు తీవ్ర రాపిడితో మంటలు వ్యాపించడంతో బస్సులోని ప్రయాణికులు చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు.మనిషి బ్రతికున్నంత కాలంలో మనిషి శరీరంపై ఒక అగ్గి రవ్వ శరీరంపై పడిన సమయంలో అబ్బా అని అరుస్తూ కేకలు పెడతాం,అలాంటిది అనుకోని సంఘటనలో మంటలే మనిషికి తాకి,ప్రాణాలమీదికి రావడం చాలా భాధాకరం.ఈ సంఘటనపై జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్,డిఎస్పీ సంఘటన స్థలం కి చేరుకొని ప్రమాద మృతుల బాధితులకు భరోసా ఇవ్వడం మంచిదని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా డ్రైవింగ్ చేస్తున్న సమయంలో ఎదుటి వ్యక్తి ప్రాణాలను గుర్తించుకొని డ్రైవింగ్ చేస్తే ఎలాంటి ఆపాయం ఉండదని అన్నారు. ప్రైవేటు బస్సులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఫిట్నెస్, డ్రైవర్ల మానసిక ఆరోగ్యాన్ని పరిశీలించాలని వారు డిమాండ్ చేశారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి. సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున తెలిపారు. అమరవీరుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ రఘునాథ్ వైభవ్ గైక్వాడ్ ఆదేశాల మేరకు శనివారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రతిరోజు జరిగే సేవలు, పోలీసుల విధులు, సీసీటీవీ,100 డయల్, ఉమెన్ సేఫ్టీ, పోలీస్ వైర్లెస్ కమ్యూనికేషన్, షి టీమ్స్ గురించి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎస్సైలు మాధవరెడ్డి, రాజశేఖర్, ఏఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## రైతులకు కపాస్ కిసాన్ యాప్ అవగాహన ఉండాలి : ఏఈఓవంశీ



**చారకొండ, సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కపాస్ కిసాన్ యాప్ పై రైతులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని ఏఈవో వంశీ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రైతు వేదికలో గ్రామాల్లో కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కపాస్ కిసాన్ యాప్ ను రైతులు తమ మొబైల్లో ప్లేస్టోర్ నుండి డౌన్ లోడ్ చేసుకొని, తద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని స్లాట్ బుకింగ్ ద్వారా రైతులు పండించిన పత్తిని సీసీఐలో విక్రయించుకోవచ్చన్నారు. కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు ఏలాంటి సందేహాలు ఉంటే టోల్ ఫ్రీనెంబర్ 18005995779 సంప్రదించాలని ఆయన కోరారు.

# విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలి...

### - సీనియర్ సివిల్ జడ్జి విద్యానాయక్...





**మక్తల్ సూర్య న్యూస్ :** విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలని నాణ్యమైన విద్య,భోజనం అందించాలని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి విద్యానాయక్ తెలిపారు. శనివారం తెలంగాణ లీగల్ సర్వీసెస్ సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశానుసారం మక్తల్ పట్టణంలో ఉన్న కేజీబీవీలు స్కూల్స్ ,కాలేజీలు, మైనార్టీ రెసిడెన్షియల్స్, పిఎం శ్రీ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్ , మక్తల్ పోలీస్ స్టేషన్నులను సీనియర్ సివిల్ జడ్జి వీంధ్య నాయక్ అకస్మాత్తుగా తనకి చేశారు. ఈ సందర్భంగా హాజరు పట్టికను పరిశీలించారు. రోజు ఆహార దిన పట్టికను అడిగి వసతులను, పనిచేస్తున్న స్టాఫ్ మెంబర్స్ డైలీ వస్తున్నారా ఆజరుపట్టికను, వాళ్ళ డ్యూటీస్ కరెక్ట్ చేస్తున్నారా డ్యూటీస్ లో ఉన్న స్టాప్ మెంబెర్స్ డ్యూటీలో ఉన్నారా సిబ్బందిని ఆదేశించారు. అటెండెన్స్ రిజిస్టర్లు చూసారు. దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత త్రాగు నీరు, పరిశుభ్రత, రిజిస్టరు లను, సీసీటీవీ పోటేగినిలను, మూవ్మెంట్ రిజిస్టట్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్ తీసుకుంటున్నారా, ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా లేదా తగిన రిజిస్టర్లు చూశారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా, డైలీ డైరీ, రిజిస్టటర్స్ సంబంధిత అధికారి చేత పర్మిషన్ తీసుకోని రిజిస్టటర్స్ వ్రాయాలి అన్నారు. స్టాక్ ప్రతి రోజు ఎంట్రీ చెయ్యాలి, స్టాక్ రిజిస్టార్ ప్రకారం ఎంట్రీ ఉన్నాయా చూసారు. చిల్డ్రన్స్ కి ఆహార దిన పట్టికను అడిగి తెలుసుకున్నారు గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా, ప్రతి రోజు రోజు కూరగాయలు ఫ్రెష్ గా కొనుగోలు చేయమని సిబ్బందికి ఆదేశించారు. ఎప్పటికప్పుడు టాబ్లెట్స్, సిరాఫ్ లు ఎక్సపైరీ డేట్ చూసారు, బెడ్ చీట్స్, రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. లైట్స్ మరియు ఫాన్స్ వర్కింగ్ లో ఉన్నాయ చూసారు ఏలాంటి వస్తువులు తీసుకున్న తగిన బిల్లులు తీసుకొని రిజిస్టర్ లో ఎంటర్ చేయాలన్నారు, ఎలాంటి ఇబ్బం దులు లేకుండా బాత్రూమ్స్, బెడ్ రూమ్స్ క్లీన్గా ఉంచి మీ సొంత తల్లిదండ్రుల్లాగా ఇంటి లాగా చూసుకోవాలని పని చేసే సిబ్బందికి ఆదేశింశారు. న్యాయమూర్తి సొంత తల్లిదండ్రుల మాదిరిగా వల్ల సొంత బంధువులు గాని మిగతా ఇంకెవరైనా ఉన్నారా తమ అవసరాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి సిబ్బందితో మాట్లాడుతూ చిల్డ్రన్స్ పై అన్ని విధాల 24 హౌర్స్ అందుబాటులో ఉండి వాళ్లకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సొంత ఇంటి వాళ్ళ మాదిరి చూసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు. రెసిడెన్షియల్స్ స్టాఫ్ మరియు ప్రిన్సిపల్స్ తో న్యాయమూర్తి మాట్లాడుతూ పాఠశాలల ఇబ్బందులను ఆరాధించారు ఇలాంటి ఇబ్బందులు ఉన్న జిల్లా లీగల్ సర్వీసెస్ దృష్టికి తీసుకురావాలని ప్రతిదీ నోట్ చేసుకొని ఇబ్బందులని తొందర్లో సంబంధిత అధికారులు నోటీసుల ద్వారా ఆ పనులను పూర్తిచేయాలని నోటీసులు అందజేశారు. విద్యార్థులకు పాఠశాలలకు ఇబ్బందులను ఎలాంటి గురైన సంబంధిత ప్రిన్సిపల్స్ ,స్టాప్స్ స్టాప్ మెంబర్స్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చేసి తమ ఇబ్బందులను తెలియజేయాలని న్యాయమూర్తి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ కార్యదర్శి విద్య నాయక్ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ కే లక్ష్మీపతి గౌడ్ ఉట్కూరు మక్తల్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## కొత్తకుంటపల్లి తాజా మాజీ సర్పంచ్ పర్వతాలు ఆకస్మిక మృతి



**లింగాల,సూర్య న్యూస్:** మండల పరిధిలోని కొత్తకుంటపల్లి తాజా మాజీ సర్పంచ్ సొడమోని పర్వతాలు (49) శనివారం ఆకస్మికంగా మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు ఆలము కున్నాయి. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు గత కొన్ని రోజుల క్రితం ఇంట్లో చెప్పకుండా హైదరాబాద్ వెళ్ళినట్లు తెలిపారు. శనివారం ఉదయం స్వగ్రామానికి వచ్చిన ఆయన ఇంట్లో నిద్రిస్తుండగా హటన్మరణం చెందినట్లు తెలిపారు. కాగా తను సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామంలో అభివృద్ధి పనుల నిమిత్తం అప్పులు చేసిమరి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. కాగా ఇట్టి పనులకు సంబంధించిన బిల్లులు రాకపోవడంతో అప్పులభారం పెరిగి పోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. సామాజిక కార్యకర్తగా ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తూ సర్పంచ్ గా అందరి ఆధారాభిమానాలు పొందిన మాజీ సర్పంచ్ పర్వతాలు మృతి చెందిన ఆయన చేసిన అభివృద్ధి, సామాజిక సేవలు చిరస్మరణీయమని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ పర్వతాలు పార్థిహ దేహం వద్ద పుష్పగుచ్చాం ఉంచి సంతాపం ప్రకటించారు.

## బాకారం అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ఈసీసీఈడే



**లింగాల, సూర్యన్యూస్:** మండలపరిధిలోని బాకారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఘనంగా ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్అండ్ ఎడ్యుకేషన్ డే (ఈసిసిఈ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ కళావతి మాట్లాడుతూ పూర్వ బాల్య దశ సంరక్షణ మరియు విద్యాభివృద్ధి ఈసిసిఈ లక్ష్యమని అందులో భాగంగా మూడు నుండి ఐదేళ్ల లోపు చిన్నారులకు ప్రాథమిక విద్యాకు సంసిద్ధం చేయడానికి అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.అంగన్వాడీల్లో చిన్నారుల మానసిక వికాసానికి, శారీరక ఎదుగుదలకు దోహదపడేలా ఆట పాటలను నేర్పించి ఆసక్తి కలిగిస్తున్నట్లు తెలిపారు. ప్రతినెల ఆఖరి శనివారం గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులతో ఈసిసిఈ డే నిర్వహించి నెల రోజుల్లో అంగన్వాడీ సేవల పురోగతిని వివరించారు. అంగన్వాడీ కేంద్రంకు ప్రతి చిన్నారి బాలబాలికలను పంపించాలని సూచించారు. అంగన్వాడి సెంటర్లో ఇచ్చే పౌష్టిక ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త, కోనెరు స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటీ మోబ్బిలైజర్ కల్పన పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన హామీలు పెట్టుకోవాలి.

### - ఆర్ ఎల్ డి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కపిల వాయి దిలీప్ కుమార్.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని ఆర్ ఎల్ డి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. సామాజిక తెలంగాణ ధ్యేయంగా దక్షిణ తెలంగాణ రథయాత్ర లో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో జనాభా తమాషా ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీలు అందరికీ న్యాయం జరగాలని, ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని ఆయన డిమాండ్ చేశారు, రాబోయే కాలంలో బీఫాంలో అడిగే స్థితి నుండి బీఫాంలో ఇచ్చే స్థితికి రావాలని బీసీలు రావాలని ఆయన పేర్కొన్నారు, రానున్న ఎన్నికల్లో ఆర్ఎల్డి పార్టీ సామాజిక న్యాయం పాటిస్తూ టికెట్లు ఇస్తుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు రాజేందర్, కనుగుల జంగయ్య, సదానందం గౌడ్, గోపాల్, రమేష్ బాబు, శ్రీనివాసులు, శేఖర్, రాములు యాదవ్ తదితరులు ఉన్నారు.

## హెూంగార్డు వెంకట్ స్వామికి పోలీసుల కన్నీటి వీడ్కోలు అంత్యక్రియల్లో పాల్గొన్న ఎస్ఐ సతీష్, సహచర సిబ్బంది



**పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్:** పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న వెంకట్ స్వామి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన పట్ల పోలీస్ విభాగం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. మృతదేహాన్ని స్వగ్రామం పసుపులకు తరలించగా అక్కడ కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దకొత్తపల్లి ఎస్సై వి. సతీష్ హాజరై మృతదేహంపై పూలమాల ఉంచి ఉంచి నివాళులర్పించారు. మృతునికి కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సహచర పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని, కన్నీటి పర్యంతమై తమ మిత్రుడికి కడసారిగా వీడ్కోలు పలికారు. అనంతరం ఎస్సై వి. సతీష్ మాట్లాడుతూ వెంకట్ స్వామి విధుల పట్ల కర్తవ్యనిష్ఠ గల సిబ్బంది. ఆయన ఆకస్మిక మరణం పోలీస్‌శాఖకు అపార నష్టం అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. హెూంగార్డు వెంకటస్వామి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మొక్కలు కాపాడాల్సిన బాధ్యత అందరి పై నా ఉన్నది మండల అభివృద్ధి అధికారి తిరుపతి అన్న



**ఉండవెల్లి సూర్య న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నాటిన మొక్కలను కాపాడాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నదని మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ. హరితహారం కింద నాటిన మొక్కలను పచ్చదనం కోసం కాపాడాల్సిన బాధ్యత ఉన్నదని తెలిపారు. మండలానికి 50 వేల మొక్కలు తగ్గకుండా నాటినట్లు వారు పేర్కొన్నారు. వారు పేర్కొన్నారు వర్షాలు ప్రభావం వల్ల మొక్కలు ఎదిగినట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లో మొక్కలను పరివేక్షణ చేసి పాడుకాకుండా చూసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేసే ప్రతి పనిని కూలీలు సద్వి నియోగం చేసుకునేందుకు అధికారులు తోడ్పాటు అందివ్వాలని కోరారు. ఉన్నత అధికారుల విసి వీడియో ద్వారా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఓ సౌజన్య టెక్నికల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ లో స్థానికులు పాల్గొన్నారు.

## పెరపళ్ళ శివారులో అనుమనస్పదంగా చిరుత మృతి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణ పేట మండలంలోని పెరపల్ల గ్రామ సమీపాన ఇటుక బట్టి ప్రాంతంలోని గుట్టలో చిరుత అనుమన స్పదంగా మృతి చెందింది ఈ విషయమై పారెస్ట్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పులిని పోస్టు మార్టం నిమిత్తం జిల్లా కేంద్రానికి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## డి.ఆర్.శ్రీధర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు డి.ఆర్.శ్రీధర్ స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, టిపిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి,భవాని ప్రసాద్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియడం జరిగింది.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత ఎస్సై ఎస్ కృష్ణ ఓబుల్ రెడ్డి



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** మండలవరిధిలోని వల్లమద్రి గ్రామంలో శుక్రవారం సాయంత్ర సమయంలో చిన్నచింతకుంట పోలీస్ సిబ్బంది యాదయ్య వరదరాజులు బ్లూకోర్ట్ డ్యూటీ తిరుగుతుండగా పల్లమద్రి గ్రామ శివారులోని ఊక చెట్టు వాగులో నుండి ఒక ఇసుక ట్రాక్టర్ టీజీ06 5824 గల ట్రాక్టర్ డ్రైవర్ యేసామోని అంజనేయులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఊక చెట్టు వాగులో నుండి దొంగతనముగా ఇసుకను అక్రమముగా ట్రాక్టర్ లో తలిస్తుండగా పోలీస్ సిబ్బంది ఆట్టీఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ తరలించారు ఎస్సై ఎస్ కృష్ణ ఓబుల్ రెడ్డి అట్టి ట్రాక్టర్ యజమాని కేసు నమోదు చేశారు అనంతరం చిన్నచింతకుంట మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కె ఎల్లన్న కు స్వాధీన పరిచినట్లు ఎస్సై తెలిపారు.

## బిసి జేపీసీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** చట్టసభల్లో బీసీలకు న్యాయబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కల్వకుర్తి బీసీ జేపీసీ ఆధ్వర్యంలో పాలమూరు చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అంతకుముందు హైదరాబాద్ చౌరస్తా నుండి పాలమూరు చౌరస్తా వరకు బీసీ జేపీసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీసీ జేపీసీ నాయకులు మాట్లాడుతూ జనాభా తమాషా ప్రకారం చట్టసభల్లో, ఉద్యోగాలలో రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు, న్యాయబద్ధంగా రిజర్వేషన్ అమలయ్యే వరకు బిసిల పోరాటం ఆగదని హెచ్చరించారు. కార్యక్రమంలో కల్వకుర్తి బీసీ జేపీసీ నాయకులు తదితరులు ఉన్నారు.

## సమాజంలో స్త్రీ పాత్ర ఎంతో గొప్పది.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** సమాజంలో స్త్రీ పాత్ర ఎంతో గొప్పదని వీ రెడ్డి భాగ్య, నిర్మల మాతాజీ, రాజ్య లత తెలిపారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో సప్తశక్తి సంఘం, మాతృమండలి ఆధ్వర్యంలో ఒక స్ఫూర్తిదాయక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వీరెడ్డి భాగ్య, ముఖ్య వక్తలుగా నిర్మల మాతాజీ, రాజ్యలత హాజరై మాట్లాడుతూ నారీ శక్తి యొక్క ప్రాధాన్యం, కుటుంబం ప్రబోధన్, పర్యావరణంలో స్త్రీ యొక్క పాత్ర వంటి అంశాలపై క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు, మాతాజీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## డిజిని కలిసిన పేట ఎస్పీ వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శనివారం మల్టీ జోన్- 2 అడిషనల్ డీజీ డి ఎస్ చౌహాన్ ను పూల బొకే అందించి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పీ వినీత్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో మండల బిఆర్ఎస్ నాయకుల ప్రచారం



**రేవల్లి సూర్య న్యూస్ :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపుకోసం రేవల్లి మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. శనివారం రహమత్‌నగర్ డివిజన్లోని 159 బూతు ప్రాంతంలో ప్రచారంలో అక్కడి బూత్ ఇన్చార్జులు పాతపల్లి గోవింద్, దంగట్ల శ్రీనివాసరెడ్డి, చిట్టి రాజుల నర్సింహులు పాల్గొన్నారు. మాగంటి సునీత విజయం కోసం తీవ్రంగా ప్రచారం చేస్తున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## భక్తులకు అన్నదాన కార్యక్రమం



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని సద్దలోని పల్లి గ్రామం లో శ్రీ స్వయంభు శ్రీ కృష్ణ స్వామి దేవస్థానం నందు ప్రతి శనివారం అమావాస్య రోజున ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు అలాగే సుదర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈవో పురేం దర్ ఆధ్వర్యంలో భక్తుల నుండి ఇచ్చిన అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని భావించి భక్తుల కు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అన్నదాత తిమ్మాజి పల్లి గ్రామానికి చెందిన చిన్న నరసింహులు తండ్రికి నాగన్న వారి కుటుంబ సభ్యులు స్వామి వారికి ఇచ్చిన ముక్కు చెల్లించుకు న్నారు. ఈ కార్యక్రమంలో అర్చకు లు కృష్ణయ్య పాండురంగ స్వామి అన్నదాన కమిటీ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.

## క్యాబినెట్ లో స్థానికలపై నిర్ణయం తీసుకోకపోవడం విడ్డూరం



**కృష్ణ సూర్య న్యూస్ :** గురువారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోవడం విడ్డూరమని కున్సి బీఆర్ఎస్ యువకులు భీమ్ ఆరోపించారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఆదమరిచి బీసి ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆగం చేశారని వివరించారు. అబద్ధపు హామీలతో రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టిందని ధ్వజమెత్తారు. క్యాబినెట్ లో స్థానికానికి ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసి చేతులు దులుపుకుందే తప్ప స్థానిక సంస్థలపై ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోవడం సిగ్గు చేట్టన్ని మండిపడ్డారు. రాజ్యాంగంలోని షెడ్యూల్ 9 సవరించి బీసీలకు చట్టబద్ధత కల్పించి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## దేవాదాయ శాఖ మంత్రికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** హైదరాబాద్‌లో దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖను దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి కలసి శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కురుమూర్తి దేవస్థాన బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానిస్తూ, ఆహ్వాన పత్రిక ను దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ శ్రీ కురుమూర్తి దేవస్థాన చైర్మన్ గౌని. గోవర్ధన్ రెడ్డి, ఈవో మదనేశ్వర్ రెడ్డి ఆలయ అర్చకులు పాలక మండలి సభ్యులు. అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకారం అందజేయాలని మంత్రినీ ఎమ్మెల్యే జిఎంఆర్ కోరడంతో దేవాదాయ శాఖమంత్రి కొండ సురేఖ సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు.

## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైద రాబాద్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహిం చిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదయం 9 గంటల ప్రారంభం అయినా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి నిపుణులైన వైద్యులచే క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ఆరోగ్య విద్య కౌన్సెలింగ్, మహిళలకు పీఏపీస్మెర్, క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామి నేషన్, మామోగ్రఫీ, అల్ట్రాసౌండ్ మెడ, అల్ట్రాసౌండ్ ఉదరం పెల్విస్, సోనో మామోగ్రఫీ, డిజిటల్ ఎక్స్‌రే ఛాతీ,నోటి పరీక్షలన్ని నిపుణులైన వైద్యుల క్లినికల్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం నిర్వహిస్తారని ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవ చ్చని, క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది మన ఆరోగ్యాన్ని కాపా డుకునే ముందస్తు జాగ్రత్త అనిఆమె తెలిపారు. ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడానికి ఈ స్క్రీనింగ్ దోహదపడు తుందని అన్నారు. కాగా ఈ శిబిరంలో మొత్తం 326 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోగావ ఈ కార్యక్రమంలో బసవతా రకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్యూట్ డాక్టర్లు, సిబ్బంది, డాక్టర్ మల్లికార్జున్, డిఎంహెచ్ఓ డాక్టర్ జయచంద్ర మోహన్ డాక్టర్ అనుదీప్, డాక్టర్లు, ఆయా సబసెంటర్‌ల వైద్యులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈవీఎంలు



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఈవీఎం గోడౌన్ లో ఈవీఎంలు కట్టు దిట్టమైన భద్రత మధ్య ఉన్నాయని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు. శనివారం ఇక్కడి ఈవీఎం గోడౌన్‌ను ఆయన పరిశీలించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా గోడౌన్‌ను సందర్శించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను చెక్ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును గమనించి పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ. రామచందర్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారినిలు అఖిల ప్రసన్న, రాణి దేవి,సిబ్బంది ఉన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**సూర్య, మహబూబ్‌నగర్ బ్యూరో:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్యం సాధించేందుకు కష్టపడి చదవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం హన్వాడ మండలంలో కె.జి.బి.వి ని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రను, ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. హన్వాడ మండల కేంద్రంలో కె.జి.బి.విని తనిఖీ చేశారు. ఆరవ తరగతి విద్యార్థులతో విద్యా బోధన, భోజనం నాణ్యత, ఇతర సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలో చెత్తాచెదారం గమనించి గమనించి తరగతి గదిని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఉదయం అల్పాహారం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు తరగతి గదులు, చుట్టుపక్కల పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకోవాలని, పరిసరాలు శుభ్రంగా లేకపోతే పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని ఉపాధ్యాయులను ఆమె ఆదేశించారు. తర్వాత ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. బయట ఆడుకుంటున్న విద్యార్థుల చేతి గోళ్ళు గమనించి పెరిగిన వెంటనే తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ వారికి వివరించారు. పదవ తరగతి చదువుతున్న తరగతి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు ప్రతి సబ్జెక్టు పై అవగాహన కలిగి ఉండాలని, గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం సబ్జెక్టులపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సంవత్సరం వార్షిక పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఏ సబ్జెక్ట్‌లోనైనా సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులతో బోధనాభ్యాసనపై చర్చించి తెలుసుకు న్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పి.హెచ్.సి.లో ప్రతిరోజు ఓ.పి. నమోదు గురించి అడుగగా, 100 నుంచి 150 వరకు ఉంటుందని వైద్య సిబ్బంది తెలిపారు. ఆసుపత్రిలో లేబర్ రూంను, ల్యాబ్ టెక్నీషియన్, ఐ.పివార్డ్, ఫార్మసీ సందర్శించి పరిశీలించారు. అక్కడున్న సిబ్బంది మాట్లాడుతూ మాకు టాయిలెట్స్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పి.హెచ్‌సి.లో ప్రసవాలు గురించి తెలుసుకున్నారు ఆసుపత్రిలో మందులు కొరత లేదని కలెక్టర్ కు సిబ్బంది తెలిపారు. కలెక్టర్ వెంట మండల అధికారులు ఉన్నారు.

# నకిలీ పురుగు మందుల తయారీ కేంద్రంపై దాడి

### : రూ. 4.66 లక్షల విలువైన మందులు స్వాధీనం







**ఐజ సూర్య న్యూస్ :** రైతులను మోసం చేసేందుకు ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నకిలీ పురుగుల మందులను తయారు చేస్తున్న కేంద్రంపై ఐజ పోలీసులు మరియు మండల వ్యవసాయ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి భారీ మొత్తంలో సరుకును స్వాధీనం చేసుకున్నారు.జిల్లాలోని ఐజ మండలం, పులికల్ గ్రామంలో 'సూపర్ సింబోలా మైక్రోన్యూట్రింట్ కంపెనీ' అనే పేరుతో కొందరు నకిలీ పురుగుల మందులను తయారు చేసి, వాటిని రైతులకు అంటగట్టేందుకు ప్రయత్నిస్తున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు మరియు వ్యవసాయ శాఖ అధికారులు దాడులు చేశారు.ఈ దాడులలో, అధికారులు సుమారు రూ. 4,66,800 (నాలుగు లక్షల అరవై ఆరు వేల ఎనిమిది వందల రూపాయలు) విలువ గల పిచికారి మందులను, తయారీకి ఉపయోగించే ముడిసరుకును మరియు ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.నకిలీ మందుల తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్న వీరేష్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు శాంతినగర్ సీఐ (సర్కిల్ ఇన్స్పెక్టర్) తెలిపారు. రైతులను మోసం చేసే ఇలాంటి నకిలీ తయారీ కేంద్రాలపై తమ నిఘా కొనసాగుతుందని, ఎవరైనా ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.ఈ దాడులలో స్థానిక ఐజ పట్టణ ఎస్సై (సబ్ ఇన్స్పెక్టర్) శ్రీనివాసరావు, ఐజ మండల అగ్రికల్చర్ ఏవో (వ్యవసాయాధికారి) జనార్దన్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.అధికారులు ఈ సందర్భంగా రైతులకు ఒక ముఖ్యమైన సూచన చేశారు. రైతులు ఎప్పుడూ గుర్తింపు పొందిన డీలర్ల వద్దే, బిల్లు తీసుకొని పురుగుల మందులు కొనుగోలు చేయాలని, నకిలీ మందుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నకిలీ మందుల వల్ల పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని, తద్వారా ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని వివరించారు. అనుమానం వస్తే వెంటనే వ్యవసాయాధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

## దేవునిగుట్ట వద్ద శ్రీ శ్రీ శ్రీ కంఠ మహేశ్వర స్వామి, సురమాంబ శిలా విగ్రహ ప్రతిష్ఠ

### - పాల్గొన్న మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యే యెన్నం



**సూర్య, మహబూబ్‌నగర్ బ్యూరో :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఎస్.వి.ఎస్.మెడికల్ కళాశాల వెనుక దేవునిగుట్ట పై నూతనంగా శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి, సురమాంబ శిల విగ్రహ స్థిర ప్రతిష్ఠ చేసిన దేవాలయంను శనివారం రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, డైరీ అబివృద్ధి, క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డితో కలిసి సందర్శించి ప్రత్యేకపూజలు చేశారు. దేవాలయంకు చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికి ఆశీర్వాదం అంద చేశారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎస్.పి. వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తదితరులు ఉన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757